
# సూక్ష్మజీవ నిరోధకత (AMR) అంటే ఏమిటి?

NATIONAL DAIRY DEVELOPMENT BOARD

బాక్టీరియా లాంటి సూక్ష్మజీవులు మందులకు (అంటిబయాటిక్స్ లాంటి వాటికి) స్పందించకుండా పోతే, దాన్ని AMR అంటారు. సూక్ష్మజీవాలు మందులకు స్పందించకపోతే, వ్యాధులు మాన్పడం కష్టమవుతుంది. చికిత్సకు ఎక్కువ సమయం, డబ్బు ఖర్చవుతుంది - ఇది మనుషులు, జంతువులు మరియు మొక్కలు అన్నింటిపైనా ప్రభావం చూపుతుంది.



### AMR (సూక్ష్మజీవ ప్రతిరోధకత) ప్రధాన రకాలేవి?

- బాక్టీరియాలపై మందులు పనిచేయకపోవడం
- టిక్కు(రక్తం పీల్చే పురుగులు) మందులు పనిచేయకపోవడం
- పురుగు మందులు పనిచేయకపోవడం

### AMR ఎలా ఏర్పడుతుంది?

సూక్ష్మజీవ, టిక్కు మరియు పురుగు మందులు పని చేయకపోవడానికి ముఖ్యమైన కారణాలు ఇవే:

1. డాక్టర్ సలహా లేకుండా, అవసరం లేకున్నా మందులు వేసేస్తే సూక్ష్మజీవాలు మందులకు అలవాటు పడతాయి.
2. తక్కువ మోతాదుల్లో మందులు వాడటం
3. పశువుల పాకలో శుభ్రత పాటించకపోవడం వల్ల వ్యాధులు వేగంగా పాకుతాయి, మందులపై ప్రతిరోధకత పెరుగుతుంది.

## మనం ఎందుకు జాగ్రత్తపడాలి?

## AMR వల్ల వచ్చే ముప్పులు – రైతులు తప్పక తెలుసుకోవాల్సినవి!

### పశువుల ఆరోగ్యం

- గేదెలు, ఆవులు మందులు వేసినా కోలుకోకపోవడం - చికిత్సకు స్పందించకపోవడం
- చికిత్స ఖర్చు పెరుగుతుంది
- పాల ఉత్పత్తి తగ్గిపోతుంది




**AMR వల్ల రైతుల ఆదాయం తగ్గిపోతుంది**

### మనుషుల ఆరోగ్యంపై ప్రభావం

- ఇన్ఫెక్షన్లు (దగ్గు, జ్వరాలు, పాడు పేగు వ్యాధులు) మామూలు మందులతో తగ్గవు
- ఆసుపత్రి ఖర్చులు పెరిగిపోతాయి – ఎక్కువ రోజులు అడ్మిషన్ కావాలి



**వైద్య చికిత్స ఖర్చు పెరుగుతుంది - ఖరీదైన మందులు అవసరం అవుతాయి**



### ఆహార భద్రతపై ప్రభావం

పాలు, మాంసం లో మందుల మిగులు పదార్థాలు ఉండే అవకాశం ఉంటుంది. ఇవి ఫ్యాక్టరీలు తిరస్కరించవచ్చు, మార్కెట్లో అమ్మకానికి అర్హత కోల్పోతాయి తినే వారి ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశం ఉంటుంది"

### వ్యవయంపై ప్రభావం

నేలలో ఉండే మంచి బ్యాక్టీరియాలు కూడా మందులకు చెడుగా స్పందించకుండా మారుతాయి.పంటల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి మరియు పర్యావరణానికి కూడా దీని వల్ల ప్రమాదం ఏర్పడుతుంది

### పర్యావరణ ఆరోగ్యం

పేడ, మూత్రంలో ఉండే యాంటిబయోటిక్ మిగులు పదార్థాలు మరియు మందులకు ప్రభావితం కాకుండా మారిపోయిన క్రిములునేల మరియు నీటిని కలుషితం చేస్తాయి

**ఇవి పశువులు మరియు మనుషుల్లో మందుల ప్రభావం తగ్గే పరిస్థితిని (AMR) పెంచుతాయి!**



### అకారిసైడ్ రెసిస్టెన్స్

రక్తం పీల్చే పురుగులపై వాడే మందులను (అకారిసైడ్లు) తరచూ మరియు తప్పుగా వాడటం వలన అవి మందుకు ప్రతిఘటన కలిగి పనిచేయకపోతాయి.

**దీంతో రక్తం పీల్చే పురుగుల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది!**





### నులి పురుగుల మందులపై రోగ నిరోధకత

నులి పురుగులకు ఇవ్వబడే మందులను తరచూ, ఎక్కువగా లేదా తక్కువ మోతాదులో వాడటం వల్ల, అవి ఆ మందులకు అలవాటు పడిపోతాయి.

**దీంతో పశువుల ఉత్పాదకత తగ్గుతుంది!**

## పరిష్కారం: వన్ హెల్త్ (One Health) విధానం

- పశువులకు అవసరమైనప్పుడు మాత్రమే, వెటర్నరీ డాక్టర్ సలహాతోనే యాంటీబయాటిక్స్ (బాక్టీరియా నివారణ మందులు) , అకారిసైడ్లు (రక్తం పీల్చే పురుగుల నివారణ మందులు), యాంటెల్మింటిక్స్ (నులిపురుగుల మందులు) తగిన మోతాదులో, సరైన సమయంలో వాడాలి ".
- "పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సరైన బయోసెక్యూరిటీ చర్యలు పాటించండి: పశువుల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచండి. కొత్తగా వచ్చిన పశువులను వేరుగా ఉంచి పరిశీలించండి."
- పశువుల మలమూత్రాన్ని సక్రమంగా పారవేయండి పశువులకు మందులు వేయించేటప్పుడు తప్పకుండా వెటర్నరీ డాక్టర్ సలహా తీసుకోండి.
- తమంతట తాము మందులు నిర్ణయించకండి.
- అవకాశం ఉన్నప్పుడు ఆయుర్వేద/పారంపర్య చికిత్సలు ఉపయోగించండి.




QR కోడ్‌ని స్కాన్ చేసి ఆయుర్వేద/పారంపర్య మందుల వివరాలు తెలుసుకోండి

| పొదుగు వాపు | నులి పురుగుల నివారణ | రక్తం పీల్చే పురుగుల నివారణ | జ్వరాలు | విరేచనాలు |
|---|---|---|---|---|

**ఔషధ నిరోధకత పెరగకుండా ఇప్పుడే AMRను కట్టడి చేయండి!**